# మర్యాదపూర్వకంగా జడ్జిని కలిసిన ఎస్ఐ శ్రీశైలం యాదవ్

బషీరాబాద్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి బషీరాబాద్ ఎస్ఐ శ్రీశైలం యాదవ్ బుధవారము తాండూర్ జడ్జి ప్రణయను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెను అందజేశారు. ఈ సందర్భంగా పరస్పర అభివాదాలు మార్చుకున్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 23, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10




## మాదాపూర్ సర్కిల్ లో జోరుగా

# అక్రమ నిర్మాణాలు

- మామూళ్ల మత్తులో తులతూగుతున్న అధికారులు
- మాదాపూర్ సర్కిల్ పరిధిలో భారీగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి): మాదాపూర్ సర్కిల్ లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కట్టడి చేసే నాథుడే కరువయ్యారని స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు.కొందరు రాజకీయ నాయకులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు.అదేవిధంగా కొందరు మధ్యవర్తులు అధికారులతో కుమ్మక్కై అంతా మేమే చూసుకుంటాం! అని చెప్పి బిల్డింగ్ యజమానుల దగ్గర డబ్బులు తీసుకుని

# నవ కంటోన్మెంట్ నిర్మాణమే ధ్యేయం



- ఎమ్మెల్యే శ్రీగణేష్ బస్తీ బాట

- పరికీ బస్తీలో సమస్యలపై ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే

బోయిన్ పల్లి, ఏప్రిల్ 22.(ప్రజా జ్యోతి): నవ కంటోన్మెంట్ నిర్మాణ లక్ష్యంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం మోండా డివిజన్ పరిధిలోని బ్లూ సీ హోటల్ ప్రాంతంలోని పరికీ బస్తీని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, స్థానిక నాయకులతో కలిసి బస్తీ వీధుల్లో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమయ్యారు.బస్తీ వాసులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలను శ్రద్ధగా విని వెంటనే పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సౌకర్యవంతమైన జీవన వాతావరణం కల్పించడమే త

# రెడ్‌వుడ్ సాఫ్ట్‌వేర్ హైదరాబాద్‌లో ఇండియా టెక్నాలజీ సెంటర్




శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):చిత్ర వివరణ 1 – ఎడమ నుండి కుడి వం–కు కెవిన్ గ్రీన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రెడ్‌వుడ్ సాఫ్ట్‌వేర్ ఫణి నాగార్జున,వ్యవస్థాపక సీఈఓ, ఐకామ్ కలిసి రెడ్‌వుడ్ కొత్త ఇండియా సెంటర్‌ను ప్రారంభిస్తున్నారు. నుండి కుడి వరకు ఫణి నాగార్జున,వ్యవస్థాపక సీఈఓ, ఐకామ్, కెవిన్ గ్రీన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రెడ్‌వుడ్, రాజ్‌కుమార్ పాల్‌రాజ్, వైస్ ప్రెసిడెంట్ ఇంజినీరింగ్ ఇండియా కంట్రీ హెడ్, రెడ్‌వుడ్ ఇండియా,దీపప్రజ్వలనం చేసి రెడ్‌వుడ్ ఇండియా సెంటర్‌ను ప్రారంభిసున్నారు. ఎడమ నుండి కుడి వరకు రాజ్‌కుమార్ పాల్‌రాజ్, వైస్ ప్రెసిడెంట్ ఇంజినీరింగ్ ఇండియా కంట్రీ హెడ్, రెడ్‌వుడ్ ఇండియా,ఫణి నాగార్జున,వ్యవస్థాపక సీఈఓ, ఐకామ్, కెవిన్ గ్రీన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రెడ్‌వుడ్; రెడ్‌వుడ్ బెల్‌ను మోగిస్తున్నారు.

# తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ నేతల మద్దతు

ఉప్పల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవ్వడంతో కార్మిక జేఏసీ సమ్మెకు పిలునిచ్చిన నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులకు సంఘీభావంగా మాజీ



# నవ కంటోన్మెంట్ నిర్మాణమే ధ్యేయం

**- ఎమ్మెల్యే శ్రీగణేష్ బస్తీ బాట**

**- పరికీ బస్తీలో సమస్యలపై ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 22.(ప్రజా జ్యోతి):** నవ కంటోన్మెంట్ నిర్మాణ లక్ష్యంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం మోండా డివిజన్ పరిధిలోని బ్లూ సీ హోటల్ ప్రాంతంలోని పరికీ బస్తీని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, స్థానిక నాయకులతో కలిసి బస్తీ వీధుల్లో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. బస్తీ వాసులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలను శ్రద్ధగా విని వెంటనే పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సౌకర్యవంతమైన జీవన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, వైష్ణవి యాదవ్, ప్రభాకర్ యాదవ్, గౌరీ శంకర్, శేఖర్ ముదిరాజ్, శ్రీనాథ్, నర్సింగరావు, బాబూరావు, నందికంటి రవి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ నేతల మద్దతు



**ఉప్పల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవ్వడంతో కార్మిక జేఏసీ సమ్మెకు పిలునిచ్చిన నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులకు సంఘీభావంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి పలు కీలక చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. సంస్థ బలోపేతానికి ఆర్థిక సహాయం అందించడం, ఉద్యోగుల జీతాల పెంపు, పెండింగ్ సమస్యల పరిష్కారం, కొత్త బస్సుల కొనుగోలు, డిపోల అభివృద్ధి వంటి చర్యలతో ఆర్టీసీని కాపాడారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని వారు విమర్శించారు. వెంటనే ఆర్టీసీ ఉద్యోగులతో చర్చలు జరిపి, వారి డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కౌడే పోచయ్య, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, ఆకుల మధుకర్, కందుకూరి ఆంజనేయులు, బుల్లెట్ శంకర్, అశోక్ రెడ్డి, సతీష్, శ్రీ రాములు గౌడ్, అశోక్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ గౌడ్, శ్రీకాంత్, అమర్ పటేల్, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ ప్రభంజనం

**- అత్యుత్తమ ర్యాంకులు సాధించిన స్టూడెంట్స్**

**- ర్యాంకులతో విద్యార్థుల ఘన విజయం**

**- జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఎస్ ఆర్ విద్యార్థులు**

**- నాణ్యమైన శిక్షణ, క్రమశిక్షణే ఈ విజయానికి ప్రధాన కారణం --యాజమాన్యం**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ సత్తా చాటింది. కనివిని ఎరుగని స్థాయిలో విద్యార్థులు ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరిలలో ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిదారు. జాతీయ స్థాయిలో అత్యంత కఠినమైన ఈ పరీక్షలో ఎస్ ఆర్ కాలేజ్ విద్యార్థులు టాప్ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. జేఈఈ మెయిన్స్ లో పి. చరణ్, మొదటి ర్యాంకు సాధించారు. డి. త్రిశల్ 42వ ర్యాంక్ సాధించగా, ఎన్. మైత్రేయి 45వ ర్యాంకు దక్కించుకున్నారు. ఎల్. దివిజ జ్యోతిర్మయికి 142వ ర్యాంకు వచ్చింది. ఎమ్. శ్రీధర్ కు 162వ ర్యాంకు, కె. ప్రణయ కుమార్ 178వ ర్యాంకు, జి. యువన్ చంద్ర కి 179వ ర్యాంకు, డి. ఇకాక్ 188వ ర్యాంకు, బి. సందీప్ కి 203వ ర్యాంకు, ఎల్. సాయి దీపక్ కు 225వ ర్యాంకులు వచ్చాయి. అలాగే 254, 263, 264, 276, 284, 290, 296తో పాటు ఎస్ ఆర్ విద్యాసంస్థల నుండి మెత్తం 313, 343, 347, 381, 395, 409, 437, 459, 470, 480, 490, 498వ ర్యాంకు వరకు సాధించారు. మొత్తం 3562 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కు క్వాలిఫై అయ్యారని చెప్పటానికి తాము గర్వపడుతున్నామని యాజమాన్యం వెల్లడించింది. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ మరియు డైరెక్టర్ మాట్లాడుతూ... జేఈఈ మెయిన్స్ లో మా విద్యార్థులు సాధించిన ఈ విజయం పట్ల మేము గర్వపడుతున్నాము, విద్యార్థుల కఠోరశ్రమ, అధ్యాపకుల అంకితభావం, వినూత్నబోధనా పద్ధతులే ఈ అఖండ విజయానికి పునాది అని కొనియాడారు. విద్యార్థులకు అకాడమిక్ తో పాటు వారిపై వత్తిడిలేకుండా పోటీ పరీక్షలకు సిద్ధం చేయడంలో ఎస్ ఆర్ విద్యా సంస్థ ఎప్పుడూ ముందుంటుందని మరొకసారి నిరూపించబడిందని పేర్కొన్నారు. జేఈఈ అడ్వాన్స్ లో కూడా మా విద్యార్థులు ఇదే ఉత్సాహాన్ని, ప్రతిభను కనబరుస్తారని ఆశిస్తున్నాం అని తెలిపారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని కాలేజీ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థుల బంగారు భవిష్యత్ కి ఎస్ ఆర్ విద్యా సంస్థ కేరాఫ్ గా నిలుస్తుందన్నారు.

# సాయి నగర్ బ్యాంకు కాలనీలో డ్రైనేజీ, రోడ్డు సమస్యలపై వెంటనే స్పందన

**- ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లిన కాలనీ వాసులు**

**-- జోనల్ కమిషనర్ స్థల పరిశీలన, పరిష్కారానికి హామీ**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 22.(ప్రజా జ్యోతి):** సాయి నగర్ బ్యాంకు కాలనీలో నెలకొన్న డ్రైనేజీ మరియు రోడ్డు సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను వివరించిన స్థానికులు, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్ సంచిత్ గాంగ్వార్ కి, అలాగే వాటర్ బోర్డ్ సీజీఎమ్ కి ఫోన్ ద్వారా సూచనలు ఇవ్వించారు. ఈ నేపథ్యంలో జోనల్ కమిషనర్ సంచిత్ గాంగ్వార్ స్వయంగా సాయి నగర్ బ్యాంకు కాలనీకి చేరుకుని సమస్యలను పరిశీలించారు. కాలనీ వాసులతో మాట్లాడి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతో పాటు రోడ్డు మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, కాలనీ పెద్దలు వీరారెడ్డి, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, ప్రతాప్ రావు, రామారావు, రవి కుమార్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీ మహిళలు, సీనియర్ సిటిజన్స్ కూడా పెద్ద ఎత్తున హాజరై సమస్యలను వివరించారు.

## శానిటేషన్ సమస్యల పరిష్కారంలో దాఫెదార్లు చురుకుగా పనిచేయాలి: జంపన ప్రతాప్

**వార్డు మార్పుల సందర్భంగా విజయ్, గణేష్‌లకు సన్మానం**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 22.(ప్రజా జ్యోతి):** ప్రజల శానిటేషన్ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు దాఫెదార్లు నిరంతరం కృషి చేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సూచించారు. కంటోన్మెంట్ బోర్డు హెల్త్ అండ్ శానిటేషన్ విభాగంలో భాగంగా ఒకటవ వార్డు దాఫెదార్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్ అంతర్గత బదిలీల్లో భాగంగా 7వ వార్డుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గణేష్‌ను ఒకటవ వార్డుకు నియమించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ దాఫెదార్లు విజయ్ , గణేష్‌లను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బస్తీలు, కాలనీలు, ఓపెన్ నాలాలు వంటి ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాఫెదార్లు సమయానికి స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్, సురేష్, కుమార్, ముకేశ్ యాదవ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌వుడ్ సాఫ్ట్‌వేర్ హైదరాబాద్‌లో ఇండియా టెక్నాలజీ సెంటర్




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** చిత్ర వివరణ 1 – ఎడమ నుండి కుడి వం-కు కెవిన్ గ్రీన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రెడ్‌వుడ్ సాఫ్ట్‌వేర్ ఫణి నాగార్జున, వ్యవస్థాపక సీఈఓ, ఐకామ్ కలిసి రెడ్‌వుడ్ కొత్త ఇండియా సెంటర్‌ను ప్రారంభిస్తున్నారు. నుండి కుడి వరకు ఫణి నాగార్జున, వ్యవస్థాపక సీఈఓ, ఐకామ్, కెవిన్ గ్రీన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రెడ్‌వుడ్, రాజ్‌కుమార్ పాల్‌రాజ్, వైస్ ప్రెసిడెంట్ ఇంజినీరింగ్ ఇండియా కంట్రీ హెడ్, రెడ్‌వుడ్ ఇండియా, దీపప్రజ్వలనం చేసి రెడ్‌వుడ్ ఇండియా సెంటర్‌ను ప్రారంభిసున్నారు. ఎడమ నుండి కుడి వరకు రాజ్‌కుమార్ పాల్‌రాజ్, వైస్ ప్రెసిడెంట్ ఇంజినీరింగ్ ఇండియా కంట్రీ హెడ్, రెడ్‌వుడ్ ఇండియా, ఫణి నాగార్జున, వ్యవస్థాపక సీఈఓ, ఐకామ్, కెవిన్ గ్రీన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రెడ్‌వుడ్; రెడ్‌వుడ్ బెల్‌ను మోగిస్తున్నారు.

## ఉప్పల్ జోన్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ఐఏఎస్ ఆదేశాలు**



**ఉప్పల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** ఉప్పల్ జోన్ పరిధిలోని భగాయత్ ప్రాంతంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ఉప్పల్ రాధికా గుప్తా ఐఏఎస్ అధికారులకు ఆదేశించారు. మూసి నాలా పరిసర ప్రాంతాల్లో దోమల పెరుగుదలను పూర్తిగా అరికట్టేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలి డ్రోన్ సహాయంతో ప్రతిరోజు ఎం యల్ ఆయిల్ స్ప్రేయింగ్‌ను నిరంతరం కొనసాగించాలి. అదేవిధంగా, అడల్ట్ దోమలను నిర్మూలించేందుకు ఏసీమ్ స్ప్రేను భగాయత్ ప్రాంతంలో రోజువారీగా నిర్వహించాలి," అని సూచించారు. "మూసి పరివాహక ప్రాంతంగా ఉన్న భగాయత్ ఫేస్–×, ఫేస్–×× ప్రాంతాల్లో దోమల బెడద పూర్తిగా తగ్గే వరకు చర్యలు ఆపకుండా కొనసాగించాలి. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి, కాలువలను శుభ్రంగా ఉంచాలి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి," అని ఆదేశించారు. అదనంగా, ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణను బలోపేతం చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచి, ఎక్కడైనా నీటి నిల్వలు ఉంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ఎం.ఇ.ఎస్ ఉద్యోగుల యూనియన్‌కు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక




**బోయిన్ పల్లి, ఏప్రిల్ 22.(ప్రజా జ్యోతి):** మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ సి డబ్ల్యూ ఈ ఆర్మీ ఎం. ఇ. ఎస్ సివిలియన్ ఎంప్లాయిస్ యూనియన్, సికింద్రాబాద్‌కు సంబంధించిన సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహించబడింది. ఈ సమావేశం ఎన్నికల అధికారి రైమాన్ పర్యవేక్షణలో జరిగింది. సమావేశంలో రాబోయే కాలానికి యూనియన్ నూతన కార్యవర్గాన్ని సర్వసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఎం. ఈ. ఎస్ సివిలియన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సర్వీస్ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా కే. తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా బి. సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్, మహమ్మద్ ఇబ్రహీం, ఉపాధ్యక్షుడిగా ముకుందరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కృష్ణ ప్రసాద్, మనోజ్ తదితరులు ఎన్నికయ్యారు. సర్వసభ్య సమావేశం నూతన కార్యవర్గంపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. యూనియన్ బలోపేతం కోసం, ఉద్యోగుల హక్కుల సాధన కోసం సభ్యులందరూ ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## నాదెండ్ల భాస్కరరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు పరమపదించారనే దుఃఖవార్త తెలిసిన వెంటనే, జనసేన నాయకులు జూబ్లీ హిల్స్ లోని వారి నివాసానికి చేరుకుని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్, జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్ కలిసి మనోహర్ ని పరామర్శించి, మనోధైర్యం చెప్పి, సానుభూతి వ్యక్తం చేరారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, వారి కుటుంబానికి ఈ లోటు తీరనిదని, కానీ భాస్కర్ రావు సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి భాస్కర్ రావు రాష్ట్ర రాజకీయాలలో విశిష్టమైన స్థానం సంపాదించారని, ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రానికి పెద్ద లోటు అని అభిప్రాయపడి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు అందరూ కలసి భాస్కర్ రావు పర్థీవ దేహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.

## శ్రీశైలం దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముద్దం నరసింహ యాదవ్

### - మిత్ర బృందంతో కలిసి స్వామివారికి ప్రత్యేక సేవలు



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ప్రాంత ప్రజల శ్రేయస్సు, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆయనతో పాటు మిత్ర బృందం సభ్యులు మోహన్ శర్మ, సుదర్శన్ యాదవ్, మోహన్, ఉదయ్, మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక సేవలు నిర్వహించడం ఆనందంగా ఉందని ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు.

# సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ అధ్యాపక కార్యవర్గం ఏర్పాటు

### - టిజిఆప్ట యూనివర్సిటీ అధ్యక్షులుగా డా. సి హెచ్ చంద్రయ్య



**కూకట్ పల్లి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ అల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం అధ్యాపకుల సంఘము (టిజిఆప్ట) అధ్వర్యంలో మంగళవారం సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ కమిటీ నియమించారు. వివిధ రకాలుగా పనిచేస్తున్న అధ్యాపకులు పార్ట్ టైం( అవర్ బేసిస్), గెస్ట్ పాకల్టీ, ఏక మొత్తం పాకల్టీ లుగా పనిచేస్తున్నారు. అందరికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం ప్రతి అధ్యాపకునికి నెలకు 50,000/- జీతం కన్సాలిడేటెడ్ పేమెంట్ ఇవ్వాలని, ఇంత వరకు టీజీఆప్ట చేసిన, చేస్తున్న ప్రయత్నాలు ప్రభుత్వ స్పందన వివరించి అధ్యాపకుల సమిష్టికృషి వల్లనే లక్ష్యం చేరుకొంటామని దిశానిర్దేశం చేశారు. అనంతరం యూనివర్సిటీ కమిటీనీ నియమించారు. అందరి ఆమోదంతో సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ (టీజిఆప్ట -ఎస్ పిఆర్ టియూ) అధ్యక్షులుగా డా. సి హెచ్ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా డా. ఎం. రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా డా. ఎన్ శ్రీనివాసన్, డా. షేక్ హసీన, డా. రవీందర్ నాయక్, డా. రాయల హరిచంద్ర, డా మంచాల మహేశ్వర్ లను అందరి అధ్యాపకుల ఆమోదంతో నియమించుకున్నారు. ఈ సందర్భంగా టి జి ఆప్ట రాష్ట్ర కార్యవర్గం నూతనంగా ఎంపికైన యూనివర్సిటీ కమిటీకి అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలుపుతూ అధ్యాపకుల సంక్షేమం కోసం పనిచేయాలని, మీకు రాష్ట్ర నాయకత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని, ప్రజాప్రభుత్వంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారులతో, ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకునేలా పనిచేయాలని టీజీఆప్ట రాష్ట్ర కార్యవర్గం సూచించింది.

## నిరుపేదల కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు కఠిన హెచ్చరిక



**కూకట్ పల్లి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో స్థానిక సమస్యలపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మున్సిపల్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి ప్రజా సమస్యల పరిష్కారంపై గట్టిగా స్పందించారు. ముఖ్యంగా ఇటీవల కూకట్‌పల్లిలో రోడ్డు పక్కన చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలను మున్సిపల్ అధికారులు అకస్మాత్తుగా తొలగించడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. "రెక్కాడితే గాని డొక్కాడని" పరిస్థితిలో ఉన్న ఈ కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో వారి జీవితం సంక్షోభంలో పడిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేస్తూ ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా వ్యాపారులను తొలగించడం అన్యాయం అని పేర్కొన్నారు. ముందు వారికి సరైన స్థలం కేటాయించి, ఆ తర్వాతే తొలగింపులు చేపట్టాలని సూచించారు. లేకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి, సమస్యను మానవీయ దృష్టితో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మరో ముఖ్య అంశాన్ని ప్రస్తావించారు. కూకట్‌పల్లి లాంటి రద్దీ ప్రాంతాల్లో 20-30 ఏళ్లుగా పూలు, పళ్ళు అమ్ముతూ జీవనం సాగిస్తున్న వారిని అర్ధాంతరంగా తొలగించడం దారుణమని అన్నారు. వారి జీవనోపాధిని కాపాడే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలం ముందు కీలక ఆదేశాలు నాలాల పూడికతీత పనులు త్వరగా పూర్తి చేయాలి. పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, తూము శ్రవణ్ కుమార్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా, నిరుపేదల జీవనోపాధి రక్షణపై ఎమ్మెల్యే గట్టిగా నిలబడి, మానవీయ కోణంలో సమస్య పరిష్కారానికి అధికారులను హెచ్చరించడం ఈ సంఘటనలో ముఖ్యాంశంగా నిలిచింది.

# ప్రైడ్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ అందుకున్న కర్కనాగరాజు



**బాలానగర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** గ్రేటర్ హైదరాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గం కార్మిక నాయకుడు కర్కనాగరాజుకు ప్రైడ్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ 2026 దక్కింది. మంగళవారం ముంబై నగరంలో అంధేరి ప్రాంతంలో ఉన్న మేయర్ హాల్ ఆడిటోరియం లో ముంబై కి చెందిన జేపిటి ప్రొడక్షన్స్ సంస్థ వారు నిర్వహించిన కార్యక్రమంలో బాలీవుడ్ నటులు ముఖ్య అతిథులుగా విచ్చేసి వివిధ రంగాలలో సేవలందించిన అవార్డ్ గ్రహీతులకు అవార్డులు అందజేశారు. హైదరాబాద్ నగరం కూకట్ పల్లి నియోజకవర్గం ఐ. ఎన్ టి. యు. సి అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, పి. జే. ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రైడ్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ 2026 సామాజిక సేవా, ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగిరీలో అవార్డ్ అందుకున్నారు. ఈ అవార్డును బాలీవుడ్ నటులు కమల్ గి మిరె, అభాష్ కుమార్, అంధేరీ వెస్ట్ ఎసిపి సంజయ్ పాటిల్ చేతులమీదుగా కర్కనాగరాజు అవార్డును అందుకున్నారు. కర్కనాగరాజు మాట్లాడుతూ తను చేసిన సామాజిక సేవా, ట్రేడ్ యూనియన్ రంగంలో చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు కు ఎంపిక చేసినందుకు జెపిటి ప్రొడక్షన్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో తన పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. భవిష్యత్తులో మరింత తన సేవలను విస్తరిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెపిటి ప్రొడక్షన్ ఛైర్మెన్ టి. జడేజా, సినీ నటులు రాజ్ ది, సురేందర్ ఠాకూర్, అభికేష్ ఖన్నా, అమిత్ జైస్వాల్, ఆరిఫ్ ఖాన్, సినీ ప్రొడ్యూసర్ గిరీష్ థాపర్, అభిజిత్ లహరి, షబీనా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండు రాజన్న మాతృమూర్తికి ఘన నివాళులు

### - నివాళులర్పించిన మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ కుమార్ రెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** హబ్సీగూడ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండు రాజన్న గారి మాతృ మూర్తి కీర్తి శేషులు గుండు అనసూయ స్వర్గస్తులైనందున వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం సాయి సుఖ విస్టా నుంచి మల్లాపూర్ వైకుంఠ ధామం వరకు జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. గుండు రాజన్న, వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అంతిమ యాత్రలో సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, నాయకులు బాబురావు, రాజు నాయక్, మురళీ ముదిరాజ్, మాలు నాయక్, వాసు నాయక్, సుమన్ నాయక్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ సర్కిల్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

**- మామూళ్ల మత్తులో తులతూగుతున్న అధికారులు**
**- మాదాపూర్ సర్కిల్ పరిధిలో భారీగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** మాదాపూర్ సర్కిల్ లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కట్టడి చేసే నాధుడే కరువయ్యారని స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. కొందరు రాజకీయ నాయకులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. అదేవిధంగా కొందరు మధ్యవర్తులు అధికారులతో కుమ్మక్కై అంతా మేమే చూసుకుంటాం! అని చెప్పి బిల్డింగ్ యజమానుల దగ్గర డబ్బులు తీసుకుని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. మాదాపూర్ సర్కిల్లో అయ్యప్ప సొసైటీ, చంద్ర నాయక్ తండ, సర్వే ఆఫ్ ఇండియాలో ఎటువంటి పరిమిషన్ లేకుండా ఏడు ఎనిమిది అంతస్తులు, సెల్లార్లు నిర్మిస్తున్నారు. మాదాపూర్ లో కొత్తగా సర్కిల్ ఏర్పడిన కూడా అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను కట్టడి చేయాలని అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో క్రింది స్థాయి ఉద్యోగులు, అధికారులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోకుంటే ఇక ఎవరు చర్యలు తీసుకోవాలని ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇదే కాకుండా అక్రమ నిర్మాణాలపై వార్తలు రాస్తున్న అక్రమ అవినీతి అక్రమాలను కట్టడి చేయలేనప్పుడు మున్సిపల్ చట్టం ఎందుకని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలతో ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ హస్తవ్యస్తంగా మారిందని భవిష్యత్తులో పెను ప్రమాదం పొంచి ఉందని సామాజిక శాస్త్రవేత్తలు హెచ్చరించారు. జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగం అసలు విధులు నిర్వహించడం లేదా.? అందుకోసమే అక్రమ నిర్మాణాలు ఇలా పెరిగిపోతున్నాయన్నారు. అవినీతి అక్రమాలకు సపోర్ట్ చేసే అధికారులకు ఉన్నంత వంకు అవినీతి అక్రమాలను ప్రశ్నించే హక్కు ప్రజలకు లేదన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఖజానాకు వెళ్లే ఆదాయం అధికారుల జేబులు నిండుతున్నాయని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను పరిశీలించి అవి అక్రమ నిర్మాణాలని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ మాదాపూర్ లో నిర్మిస్తున్న నిర్మాణాలు కమర్షియల్ హాస్టల్స్, కాలేజీలు, స్కూళ్లు, ఐటి కంపెనీలు తదితర నిర్మాణాలు కమర్షియల్ బిజినెస్లకే ఉపయోగిస్తారని ఇక్కడి ప్రజలు తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతున్నాయని తెలిపారు.



# ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం



**తలకొండపల్లి ఏప్రిల్22 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు అన్న ప్రసన్నతో పాటు ఆహారాన్ని అంగన్వాడి కార్యకర్త పద్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం బుధవారం ప్రారంభించడం జరిగింది. పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ తిరుమల మాట్లాడుతూ.. పోషణ పక్వాడ అనేది గర్భిణులు ,పాలిచ్చే తల్లులు మరియు 0-6 ఏళ్ల పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడం కోసమే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో... ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల, అంగన్వాడి కార్యకర్త పద్మ ఆశా వర్కర్ శారద, గ్రామ సర్పంచ్ గూల్ల సుధాకర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మహేష్, వార్డు మెంబర్లు.. భయ్యా కళావతి సత్యం, భూషమోని చంద్రమౌళి, మదిగట్ల యాదయ్య, ప్రమీల సత్యం గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ పరంజ్యోతి మరియు తల్లులు, కిశోర బాలికలు తదితరులున్నారు.

# పేదింటి ఆడపిల్ల వివాహానికి పెళ్ళి కనుక అందజేత



**తలకొండపల్లి ఏప్రిల్22 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఆడపిల్ల వివాహానికి మేనమామగా అండగా రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో (మెనుపెస్టులో భాగంగా)ఇచ్చిన మాట ప్రకారంగా రెండవ పథకం కింద ఆడపడుచు పెళ్లి కానుక రూ. 10 పదివేల రూపాయలు బుధవారం రాంపూర్ గ్రామంలోని 3వ వార్డు సభ్యులు దొరుబాయి లాలమ్మ జంగయ్య ఏకైక కూతురు (నందిని) పెళ్లికి కానుకగా రూ. 10పదివేల రూపాయలు రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్ మంగళవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజ్, మాజీ సర్పంచ్ మణెమ్మయాదయ్య, మాజీ ఎంపిటిసి భీమమ్మయాదయ్య, మాజీ హనుమాన్ దేవాలయ చైర్మన్ సప్పిడీ జానయ్య, వార్డు సభ్యులు కాకి రాము, మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు టీచర్ రాములు, మీసాల అంజయ్య, విజయ్ కుమార్ యువ నాయకులు యాదయ్య, శేఖర్, మహేష్, శ్రీశైలం, మహేష్ యాదవ్, చిన్నయ్య, మహేష్, శేఖర్, శివ తదితరులున్నారు.

# యెన్కెపల్లి అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**- చిన్నారుల్లో విద్యాపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యం**
**అంగన్వాడి టీచర్ అరుణ రెడ్డి**



**మొయినాబాద్ : ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం గ్రాడ్యువేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తుల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. విద్యార్థులకు పట్టాలు అందజేసి వారి విద్యా ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడి టీచర్ అరుణ రెడ్డి మాట్లాడుతూ.... చిన్నారులలో చిన్నప్పటి నుంచే విద్యాపై ఆసక్తి పెంపొందించడం ఎంతో అవసరమన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు విద్యతో పాటు మంచి అలవాట్లు, క్రమశిక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. పిల్లలు పాటలు, నృత్యాలతో అలరించారు. గ్రాడ్యువేషన్ డే సందర్భంగా కేంద్రాన్ని రంగురంగుల బెలూన్లు, అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

# మాజీ సర్పంచ్ మిడత పోచమ్మ మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల నివాళులు



**తలకొండపల్లి ఏప్రిల్22 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మిడత పోచమ్మ వృద్ధాప్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మృతదేహానికి పూలమాలలు వేసి మంగళవారం నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ మిడత కృష్ణయ్య, ఉప సర్పంచ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవుని పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మైనార్టీ మండల అధ్యక్షులు ఆరిఫ్, మాజీ ఎంపీటీసీ రాములు, యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ తదితరులున్నారు.

# వికలాంగుడికి జరిగిన అవమానాన్ని ఖండిస్తున్నాం

**- విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**
**- వికలాంగుడిని అవమానించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
**- 24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**- లేదంటే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తాం**



**యాచారం, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** వికలాంగుడిని అవమానించిన విషయంలో 24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్తామని పీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. భువనగిరి యాదాద్రి జిల్లాకు చెందిన కాంగ్రెస్ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు నరేష్ అనే వికలాంగుడిని పరుష పదజాలంతో అవమానించిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బహిరంగ క్షమాపణ చెప్పాలని బుధవారం వికలాంగుల భవనంలో విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నరేష్ వికలాంగులకు మూడు చక్రాల స్కూటీలు అందజేయాలని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆగ్రహానికి గురై సొంత పార్టీ నాయకుడని చూడకుండా నరేష్ ను బూతు మాటలతో తిట్టి అవమానించారని చెప్పారు. అధికార పార్టీలో ఉండి ప్రజలకు సేవలు చేయాల్సింది పోయి వికలాంగులను అవమానించడం ఎంతవరకు సమంజసం అని గుర్తు చేశారు. నరేష్ కు జరిగిన అవమానాన్ని వీహెచ్పీఎస్ రాష్ట్ర కమిటీ పూర్తిగా ఖండిస్తుందని చెప్పారు. ఐలయ్య క్షమాపణ చెప్పాలని లేదంటే క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తామని చెప్పారు. కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి ఏప్రిల్22 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో మాజీ సర్పంచ్ మిడత పోశమ్మ(96) గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతు మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఈ విషయం బిఆర్ఎస్ గ్రామ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి వారికి తక్షణ సహాయంగా రూ. 3వేల రూపాయలు అందజేశారు. అదే విధంగా గ్రామ ఉప సర్పంచ్ గుమ్మడి రాజు రూ. 2వేల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర నరోత్తమ్ రెడ్డి,ఎర్ర జనార్దన్ రెడ్డి,మండ్ల వెంకటయ్య,బత్తుల బాలకుమార్ గౌడ్,నాయకులు ఉప సర్పంచ్ గుమ్మడి రాజు వార్డు సభ్యులు,జీనుకుంట్ల రాజు,మెడమొని రాజు,ఎనుక అల్వాల్ రెడ్డి,మల్లేష్,బ్రహ్మ చారి,గోసికె గిరి,గోసికె మధు,గౌస్కె మల్లేష్,గుమ్మడి చెన్న కేశవులు,మల్తుంకర్ నగేష్,పిరికిరాల కృష్ణ,గుమ్మడి రామకృష్ణ,బత్తుల బాలకృష్ణ,గోసికే శ్రీను,ఉదరి పార్వతాలు,బందరు రాములు,పిరికిరాల శిలారి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం కలకలం



**మేడ్చల్, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగు చూసింది. ఎస్ఐ యతీష్ చంద్ర వివరాల ప్రకారం.. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి పూడూరు గ్రామంలోని ఆర్కే టౌన్షిప్ సమీపంలోనీ ఓ స్థలంలో సుమారు 65 సంవత్సరాల ముదిరాలి మృతదేహం ఉన్నట్లు స్థానికులు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, క్లూస్ టీంతో ఆధారాలను సేకరించడం జరిగింది. ఇదే విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము.

## మెదక్ పల్లిలో అక్రమంగా మట్టి తరలింపు

**తలకొండపల్లి ఏప్రిల్22 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలోని సర్వే నం: 122, 123 గల ఎర్రకుంటలో అక్రమంగా మట్టి తరలిస్తూ గ్రామ సర్పంచ్ అవురిచింతల రమేష్,ఉప సర్పంచ్ కసిరెడ్డి సుధాకర్ రెడ్డిలు పాలకవర్గానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా యదేచ్చాగా ప్రభుత్వ పొలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలించడం పట్ల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు .స్థానికుల కథనం ప్రకారం ఎర్రకుంట ప్రభుత్వ భూమిలో మట్టిని తరలిస్తు విచ్చలవిడిగా జూలం సాగించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా విషయం తెలుసుకున్న ప్రత్యేక అధికారులకు సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు చాకచక్యంగా ప్రవేటు ట్రాక్టరు వ్యక్తులు పారిపోయినట్లు స్థానికులు తెలిపారు.

## మగ్గం వర్క్‌పై యువతీ,యువకులకు అవగాహన

**తలకొండపల్లి ఏప్రిల్22 (ప్రజాజ్యోతి);** యూనియన్ ఆర్.సిటీ ముచింతల్ స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లింగరావుపల్లీ గ్రామంలో మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఒక నెల రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో మధ్యాహ్నం భోజనం మరియు స్నాక్స్ సదుపాయాలు కలుగచేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డీ,గ్రామ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణారెడ్డి,వార్డు సభ్యులు బండగల జంగయ్య,బొచ్చుపల్లి శేఖర్,టేకురి సుమన్,డైరెక్టర్ సురేంద్రబాబు,ఏపీఎం రామస్వామి,సిసి దీప,శివ,రామంజమ్మ,వీఓఏ సాత్విక,మమతా,వనజ గ్రామ నాయకులు గ్రామ పెద్దలు ఆడపడుచులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో విజిలెన్స్ సడెన్ దాడులు

**. పెట్రోల్ బంక్ నుంచి బయోగ్యాస్ ప్లాంట్ వరకు తనిఖీలు**

**. అవకతవకలపై ఫైళ్లు, పరికరాలు స్వాధీనం**

**. అక్రమాలకు చెక్ -- అధికారుల కఠిన హెచ్చరికలు**



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 22.(ప్రజా జ్యోతి):** దేశంలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్లలో ఒకటైన బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మార్కెట్ యార్డుకు సంబంధించిన పెట్రోల్ బంక్, కోల్డ్ స్టోరేజ్, 'మన కూరగాయలు' కేంద్రం, బయోగ్యాస్ ప్లాంట్, క్యాంటీన్ వంటి విభాగాల్లో పలు అవకతవకలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు చేపట్టారు. ఇటీవల మార్కెట్ యార్డ్‌లో అక్రమ వ్యాపారాలు జరుగుతున్నట్లు పత్రికల్లో కథనాలు వెలువడటం కూడా అధికారుల దృష్టిని ఆకర్షించింది. దీంతో బుధవారం మధ్యాహ్నం నుండి విజిలెన్స్ బృందాలు యార్డ్‌లోని పలు విభాగాలను సడెన్‌గా తనిఖీ చేశాయి. తనిఖీల సందర్భంగా పలు లోపాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సంబంధిత సాంకేతిక పరికరాలు, ముఖ్యమైన ఫైళ్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనుమానం ఉన్న పలువురు సిబ్బందిని ప్రశ్నించగా, కొన్ని కీలక అంశాలపై మార్కెట్ యార్డ్ అధికారులు పొంతనలేని సమాధానాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అక్రమాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా తరచూ తనిఖీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# ఘనంగా ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మి పదవి విరమణ



**మేడ్చల్, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని గ్రామంలో ఉన్న జెడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అవంగపురం లక్ష్మిదేవి పదవీ విరమణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి,పీఆర్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్,పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి,వైస్ చైర్ పర్సన్ మేకల రజితదేవేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అవంగపురం లక్ష్మిదేవి వ్యాయమ ఉపాధ్యాయురాలుగా పూడూరు,జీడిమెట్ల, శ్రీరంగవరం గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేశారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ క్రీడల్లో ఎంతో మంది విద్యార్థులను జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఎంపికయేందుకు కృషి చేశారని తెలిపారు. విద్యార్థులను శారీకంగా, మానసికంగా తయారు చేయడంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మిదేవి కీలక పాత్ర పోషించారని కొనియాడారు .అనంతరం పలువురు ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రజిత,హెచ్ ఎం రాజశేఖర్,కౌన్సిలర్లు ఓం ప్రకాష్ గౌడ్,దాది నర్సింహా,చిన్నోళ్ల భాస్కర్,సద్ది సురేష్ రెడ్డి,పూర్వ విద్యార్థులు మాజీ సర్పంచ్ బాబు యాదవ్,శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో అభ్యాస జూనియర్ కళాశాల జెండా ఎగురేసింది

**- 96.3% ఉత్తీర్ణత -- 30 మందికి పైగా రాష్ట్ర ర్యాంకులు**




**అల్వాల్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** అల్వాల్‌లోని శ్రీ అభ్యాస జూనియర్ కళాశాల 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పరీక్షల ఫలితాల్లో మరోసారి సత్తా చాటింది. ఈ ఏడాది నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో కళాశాల విద్యార్థులు 96.3 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ విషయాన్ని కళాశాల కరస్పాండెంట్ ఓ ప్రిన్సిపాల్ ఎ. మహేందర్ గౌడ్ వెల్లడించారు. ఇక విశేషం ఏమిటంటే, ఈ విద్యాసంవత్సరంలో 30 మందికి పైగా విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణమని ఆయన తెలిపారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం కలిసొచ్చిన ఫలితమే ఈ అద్భుత విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. మెమొంటోలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన మైనంపల్లి హనుమంత్ రావు మరియు ఆయన బృందానికి కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. అలాగే సంస్థకు అండగా నిలిచిన లక్ష్మి క్రాంతి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యసాధనలో ముందుకు సాగాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ విజయంతో అల్వాల్ ప్రాంతంలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ విశాల్, మహేందర్ గౌడ్, స్వామి గౌడ్, పూర్ణ, చంద్ర గౌడ్, వినీత, టీచింగ్ నాన్ టీచింగ్ స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఆర్టీసీ సమ్మె విరమించాలి

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంగోత్ వెంకటేష్**

**- ఆర్టీసీ నాయకులు బిఆర్ఎస్ మాయలో పడ్డారు**

**- 29 అంశాల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- మరో మూడు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసింది**

**- పేద ప్రజల ప్రయాణాలకు ఇబ్బందులు కలిగించవద్దు**



**యాచారం, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఆర్టీసీ సమ్మె విరమించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంగోత్ వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అట్టడుగు వర్గాల అభీష్టం మేరకు పనిచేస్తుందని చెప్పారు. ఆర్టీసీ యూనియన్ నాయకులకు ప్రభుత్వానికి జరిగిన చర్చలలో 32 అంశాలకు గాను 29 అంశాలకు పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాగా ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, రెండు పిఆర్సిల అమలు, యూనియన్ పునరుద్ధరణ మూడు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని ఆ చర్చలు కొనసాగుతుండగానే యూనియన్ నాయకులు మధ్యలోనుండి బయటికి రావడం బాధాకరమైన విషయం అన్నారు. యూనియన్ నాయకులు బీఆర్ఎస్ నాయకుల మాయలో పడ్డారని తెలంగాణను కెసిఆర్ అప్పులపాలు చేసి ఆగం చేయడంతో ప్రస్తుత దుస్థితికి బిఆర్ఎస్ కారణంగా నిలుస్తుందన్నారు. ఆర్టీసీ నష్టాలనుండి బయటపడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపవచ్చు అని పేద ప్రజల ప్రయాణాలకు ఇబ్బందులు కలిగించవద్దని కోరారు.

# ఆర్టీసీ సమ్మె ప్రభావం -- డిపోలకే పరిమితమైన బస్సులు, ప్రయాణికుల ఇబ్బందులు

**. ఆర్టీసీ సమ్మెతో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు నిలిచివేత**
**. ప్రభుత్వంలో విలీనం, పీఆర్సీలపై కార్మికుల డిమాండ్**



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. బుధవారం మేడ్చల్, కంటోన్మెంట్, పికెట్, రాణిగంజ్, సికింద్రాబాద్ ప్రాంతాల డిపోలలో ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఉత్తర తెలంగాణ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సు సర్వీసులు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా అత్యవసర ప్రయాణాల కోసం వచ్చిన వారు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా ఆర్టీసీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, రెండు పీఆర్సీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం విజయవంతం కావడానికి ఆర్టీసీ కార్మికులే ప్రధాన కారణమని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ విలీనంతో పాటు ఉద్యోగులకు పీఆర్సీలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదని యూనియన్ నాయకులు విమర్శించారు. ఈ అంశంపై పలుమార్లు అధికారులతో చర్చలు జరిగినప్పటికీ ఫలితం లేకపోవడంతో 45 రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చి ఉద్యమానికి దిగినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ఎమ్మెల్యే కుటుంబంలో మరో విషాదం



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే జి. సాయన్న కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది. ఆయన భార్య గీత అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న సమయంలో కన్నుమూశారు. ఇప్పటికే ఈ కుటుంబం వరుస విషాదాలను ఎదుర్కొంది. మూడు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే జి. సాయన్న మృతి చెందారు. అనంతరం ఆయన స్థానంలో పోటీ చేసిన కుమార్తె లాస్య నందిత ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఏడాది కూడా గడవకముందే ఆమె రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఇప్పుడు గీత మరణంతో ఈ కుటుంబంపై మరోసారి దుఃఖ ఛాయలు కమ్ముకున్నాయి. వరుసగా జరిగిన ఈ ఘటనలు కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలను కూడా తీవ్ర విషాదంలోకి నెట్టాయి. రాజకీయ నాయకులు, స్థానికులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# శంషాబాద్ లో హైడ్రా అధికారుల కొరడా

**100 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా**
**భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రహరీ గోడ, షెడ్లు కూల్చివేత**
**ఫెన్సింగ్, బోర్డు ఏర్పాటు హైడ్రాధికారులు**






**రాజేంద్రనగర్,ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు కాపాడిన ఘటన శంషాబాద్ లోని ఎయిర్పోర్ట్ కాలనీలో చోటుచేసుకుంది. వివరాలకు వెళితే రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఏర్పాటు కాలనీలోని సర్వేనెంబర్ 626/2 లోని 9 ఎకరాల 05 గుంటల ప్రభుత్వ భూమిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమార్కులు ఆక్రమించి వెంచర్ చేయడాన్ని సవాలు స్థానికులు రెవెన్యూ అధికారులతో పాటు హైడ్రాధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రాధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య దాదాపు 100 కోట్ల విలువేసే ప్రభుత్వ భూమిని కాపాడారు. ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా వెంచర్ చేస్తూ రోడ్లు ప్రహరీ గోల నిర్మించారని, గమనించి వాటిని పూర్తిగా పోలీసు బందోబస్తు మధ్య జెసిబి లతో పూర్తిగా నీలమట్టం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి వెంచర్ చేసిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని హైడ్రాధికారులు కాపాడడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# వైఎస్ జగన్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

- ఇరువురి మధ్య ఆత్మీయ సమావేశం
- జగన్ కు ఫోటో ఫ్రేమ్ అందించిన చిర్రా రవీందర్ యాదవ్
- వచ్చే ఎన్నికల్లో భారాస నుంచి టికెట్ ఆశిస్తున్న చిర్రా
- ఈ సందర్భంగా పోటీకి సిద్ధంగా ఉండాలని వైఎస్ జగన్ సూచన
- రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు మార్పును కోరుకుంటున్నారు - చిర్రా రవీందర్ యాదవ్
- తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్ దే అధికారం -చిర్రా రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భారాస సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందులలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కూడిన చిత్రపటాన్ని అందించారు. ఫోటో ఫ్రేమ్ ను చూసి చాలా బాగుందని కితాబిచ్చారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శేరిలింగంపల్లిలో నిర్వహిస్తున్న భారాస పార్టీ కార్యక్రమాల తీరు అద్భుతంగా ఉందని కొనియాడారు. అలాగే తన సొంత ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విధానం బాగుందని ప్రశంసలు కురిపించారు. మరోవైపు చిర్రా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నుంచి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఆశిస్తుండటంతో.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తన మద్దతు ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారని తెలిపారు. పోటీకి సిద్ధంగా ఉండాలని వైఎస్ జగన్ తెలిపారని పేర్కొన్నారు. ఇరువురి మధ్య కొద్ది సేపు ఆత్మయ సమావేశం కొనసాగగా, పలు కీలక అంశాలు చర్చించారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో వైఎస్ జగన్ అధికారంలోకి రానున్నట్లుగా పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో విప్లవాత్మక మార్పులు జరగనున్నట్లుగా వెల్లడించారు.

# హకీంపేట్ ఆర్టీసీ డిపోలో కార్మికుల సమ్మె తీవ్రతరం

**బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు --**
**డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలంటూ ఆందోళన**



**అల్వాల్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** హకీంపేట్ ఆర్టీసీ డిపోలో కార్మికుల సమ్మె ఉద్రిక్తంగా కొనసాగుతోంది. తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన ఈ సమ్మె కారణంగా డిపోలో బస్సులు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచే కార్మికులు డిపో వద్ద పెద్ద ఎత్తున చేరుకుని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. జీతాల పెంపు, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి ప్రధాన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపు శ్రీనివాస్, ఎల్. కే పవన్ కుమార్ యాదవ్, రాజేందర్, సుజిత్ కుమార్, నాగరాజు, తులసి రామ్, పి. పద్మ, పుష్పలత, వినోధ, నాగమణి, భాగ్యలక్ష్మి, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు. సమ్మె ప్రభావంతో హకీంపేట్ నుంచి బయలుదేరే పలు మార్గాల్లో బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిపో పరిసరాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచుతున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కార్మికులు కోరుతున్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ సిద్ధంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మరోసారి ప్రజల మధ్యలో చురుకుగా వ్యవహరించారు. లక్ష్మీనగర్ (లోత్కుంట), ఇంద్రానగర్, భీంరావ్ నగర్, ఎంఈఎస్ కాలనీ, ప్రశాంత్ నగర్, బండబస్తీ, వెంకట్రావుపేట్, స్టేషన్ బస్తీలలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజ్, నీటి సరఫరా పనులపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ( హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజాతో సమావేశమై, ఇప్పటికే ఆమోదం పొందిన పనులు ఆలస్యమవుతున్న అంశంపై సమగ్రంగా చర్చించారు. పనుల అమలులో జాప్యాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించిన ఆమె, వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రజలకు మౌలిక వసతులు అందించడం అత్యవసరమని పేర్కొంటూ, అనుమతించిన పనులు నేలమీద సక్రమంగా అమలు కావాలంటే వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఎప్పటికప్పుడు ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారు. కాలనీల్లో పర్యటిస్తూ, స్థానికులతో చర్చలు జరిపి తక్షణ చర్యలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. "ప్రజలకు అందుబాటులో ఉండటం నా బాధ్యత. వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నేను వెనక్కి తగ్గను" అని ఆమె స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలబడి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో ఆమె చేస్తున్న కృషి స్థానిక ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటోంది.

## మహనీయుల జాతర గోడ పత్రిక ఆవిష్కరణ

### - 30 నా జరిగే సభను విజయవంతం చేద్దాం



**షాబాద్, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి)** షాబాద్ మండల కేంద్రంలో మహనీయుల జాతర సందర్భంగా మహనీయుల జాతర కమిటీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖులు, యువత హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు గోడ పత్రికను ఆవిష్కరించి, మహనీయుల సేవలను స్మరించుకున్నారు. వారి జీవితాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, ఈ నెల 30 తేదీన జరిగే ఈ జాతర ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుండాల అశోక్, చేర్లగూడ సర్పంచ్ పెంటయ్య,సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్,రమేష్ యాదవ్, రాపోలు నర్సింలు, నవీన్,రాము,అష్మత్ పాషా,ప్రభాకర్,నరేందర్,బొబ్బిలిగామ మల్లేష్,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు

### - రాంగ్ రూటె ప్రమాదానికి కారణం



**షాబాద్,ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి )** షాబాద్ మండల పరిధిలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. షాబాద్-- సంకేపల్లిగూడెం మార్గంలో చేవెళ్ల వైపు నుంచి షాబాద్‌కు వస్తున్న రెండు బైకులను, రాంగ్ రూట్‌లో వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మూడు బైకులపై ఉన్న ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన జరిగిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరికి తొడ ఎముక విరగగా, మరో ఇద్దరికి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారు కేశగూడెం, ఎల్గొండగూడెం, కొందుర్గు గ్రామాలకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దోమల నివారణే లక్ష్యం

### - ఫాగింగ్‌తో 4 వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్యడ్రైవ్

### - చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి




**చేవెళ్ల ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** దోమల నివారణపై చేవెళ్ల మున్సిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించి 14, 15, 16, 18 వార్డుల్లో విస్తృతంగా ఫాగింగ్ చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. వేసవి కాలంలో వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యగా ఫాగింగ్ యంత్రాలతో పొగ కొట్టించి దోమల నిర్మూలనకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నిల్వ నీరు ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఈ డ్రైవ్ నిర్వహించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ హరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్ల దందా ఆపాలి!

### - శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

### - ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఎండి సమీర్

**చేవెళ్ల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న చైతన్య టెక్నో స్కూల్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ముందస్తు అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు గుర్తించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎండి సమీర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూన్ నెల నుంచి మాత్రమే అడ్మిషన్లు ప్రారంభించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలు పట్టించుకోకుండా అడ్మిషన్లు చేపడుతున్న పాఠశాల యాజమాన్యంపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. చేవెళ్ల పరిధిలో ఎవరైనా ముందస్తు అడ్మిషన్లు చేపడితే ఎన్ఎస్‌యూఐ తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే రాబోయే



విద్యాసంవత్సరంలో ప్రతి పాఠశాలలో 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ బి. శాంసన్, మండల కమిటీ సభ్యులు ఎండీ సమీరుద్దీన్, ఇర్ఫాన్, శ్యామ్, సాయి, రాహుల్, ఎండీ జావీద్, అజర్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - కాంగ్రెస్ మండల నాయకులు గౌరారం వెంకటరెడ్డి

### - నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే తోనే సాధ్యం

### - ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరిస్తున్నారు

**యాచారం, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ మండల నాయకులు గౌరారం వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో నియోజకవర్గం



శరవేగంగా అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇతర సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు విరివిగా కొనసాగుతున్నాయని రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి పనుల్ని చేపట్టనున్నారని చెప్పారు.

## రామంతాపూర్ లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు

**ఉప్పల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** బుధవారం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీ పై చేసిన 'టెర్రరిస్ట్' వ్యాఖ్యలకు నిరసనగా రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో రామంతాపూర్ మెయిన్ రోడ్ వద్ద మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే చేసిన వివదాస్పద వాక్యాలను వెనక్కి తీసుకొని మోడీ కి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్ ముత్తినేని జగదీష్ తాళ్ల బాలకృష్ణ గౌడ్ కొంపల్లి ఉపేందర్, చంద్రమౌళి, ఊరా నాగేష్ గుప్తా, గోసుల మధు, దర్శనల సుధాకర్ పలుగుల అంజయ్య పటేల్, శైలేందర్, మాసి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, చింతకింది ప్రవీణ్, భారత్, రాజు నాయక్, తమ్మలి రవి, ముఖేష్, పర్వతాలు మహిళా నాయకురాలు బండి పద్మ, అంబాటి భాగ్యలక్ష్మి, సువర్ణాషిండే వీణ సాధినేని గీత, కొండేరు శ్రావంతి, సుధా, కీర్తి, లావణ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## రెండు గ్రామాల మధ్య సమస్య

### - అభివృద్ధి పనులకు ఆటంకం



**షాబాద్ ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి)** షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి యజమాను తాళ్లపల్లి, సెక్రటరీ, గ్రామంలోని మరికొందరు అక్రమంగా ఇంటి యజమానుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని, బుధవారం నాగర్ గూడ, సర్పంచ్ బండ సరూప మహేందర్ గౌడ్ గ్రామస్తులతో కలిసి సీఐ కాంత రెడ్డికి ఫిర్యాదు చేశారు... తాళ్లపల్లి గ్రామపంచాయతీకి ఆమ్లెట్ విలేజ్ గా ఉన్న నాగర్ గూడ గ్రామం, 2018 సంవత్సరంలో నూతన గ్రామపంచాయతీగా ఏర్పడింది.. ఈ నేపథ్యంలో నాగర్ గూడ పరిధిలోని సర్వే నెంబర్,276 నుండి, 288 వరకు గల సర్వే నంబర్లు పొరపాటున గెజిట్లో, తాళ్లపల్లి రెవెన్యూలో పడ్డాయి... 2018 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఎలాంటి రెవెన్యూ సమస్య లేకుండా యధావిధిగా ఉండగా, ఇటీవల 2025 డిసెంబర్ ఎలక్షన్ తర్వాత తాళ్లపల్లిలో నూతన సర్పంచి గెలిచిన అనంతరం,నాగర్ గూడ లో అనేక సమస్యలు సృష్టిస్తూ, నాగర్ గూడ లో నూతనంగా నిర్మిస్తున్న ఇళ్ల యజమానుల నుండి, అంటే నిర్మాణ పర్మిషన్, గతంలో నిర్మించిన ఇళ్ల టాక్సీ, తాళ్లపల్లి గ్రామపంచాయతీలో చెల్లించాలని, తాళ్లపల్లి సెక్రటరీ, మరికొందరు కుట్రపూరితంగా, రెండు గ్రామాల మధ్య సమస్యలను సృష్టిస్తున్నారు. నాగర్ గూడ గ్రామంలో 276నుంచి 288 వరకు గల సర్వే నెంబర్ లు లో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ వీధి దీపాలు, వంటి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ, నూతన ఇళ్ళ నిర్మాణదారులకు , ఇల్లు నిర్మాణ పర్మిషన్, అనుమతి, ఇంటి ట్యాక్స్ లను తాళ్లపల్లి గ్రామపంచాయతీలో చెల్లించాలని, ఇంటి యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ మేరకు నాగర్ గూడ సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్, గ్రామస్తులతో కలిసి ఇటీవల రెండు గ్రామాల మధ్య నెలకొన్న సర్వే నెంబర్ ల సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్వో ఆర్డీవో కు రీ సర్వే చేసి సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.. ఎమ్మార్వో ఆర్డీవో స్పందిస్తూ.... రెండు గ్రామాల పాలకవర్గానికి నోటీసులు జారీ చేసి రి సర్వే చేసి కలెక్టర్ కు నివేదిక పంపారు... ఈ విషయం తెలుసుకున్న తాళ్లపల్లి గ్రామస్తులు కొందరు ఈ సమస్య పరిష్కారం కాకుండా కోర్టులో కేసు వేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, బుధవారం నగర్ కూడా సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్ గ్రామస్తులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ కాంత రెడ్డి కు ఫిర్యాదు చేశారు... ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ సీనియర్ నాయకులు యువకులు తదితరులు వున్నారు.

# బస్‌స్టాండ్‌లలో బంగారం దోచే గ్యాంగ్ గుట్టురట్టు!

**- చేవెళ్ల పోలీసుల సుడిగాలి ఆపరేషన్**

**- రూ.12.5 లక్షల సొత్తు స్వాధీనం, 6 మంది అరెస్ట్**

**చేవెళ్ల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** బస్‌స్టాండ్‌లలో ప్రయాణికులను టార్గెట్‌గా చేసుకుని బంగారం, నగదు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర గ్యాంగ్‌ను చేవెళ్ల పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. దూసకల్ గ్రామానికి చెందిన రైతు గంటెల్లి వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు ఈ గ్యాంగ్ దందాను బట్టబయలు చేసింది. ఏప్రిల్ 17న చేవెళ్ల బస్‌స్టాండ్‌లో షాద్‌నగర్‌కు వెళ్లే బస్సులో ఎక్కిన సమయంలో వెంకటయ్య వద్ద ఉన్న సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు మాయమయ్యాయి. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఫ్యూచర్ సిటీ సీపీ సుధీర్ బాబు, చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్, ఏసీపీ బి. కిషన్ పర్యవేక్షణలో ఏప్రిల్ 18 రాత్రి నిందితులను వెంబడించారు. పోలీసులు పట్టుకునే క్రమంలో సుమారు 7 కిలోమీటర్లు పారిపోయిన నిందితులను ప్రతాప సింగారం గ్రామస్తుల సహకారంతో అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో బేతంపల్లి మేరీ, దేవరకొండ రేణుక, పాలేరు సుష్మిత, ఆకుల గంగయ్యతో పాటు ఇద్దరు జువెనైల్‌లను అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుల వద్ద నుంచి సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు, 61 మొబైల్ ఫోన్లు, ఒక ట్యాబ్, కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సొత్తు విలువ రూ. 12.5 లక్షలు కాగా, వాహనాల విలువ సుమారు రూ. 5 లక్షలు




అని పోలీసులు వెల్లడించారు. దర్యాప్తులో ఈ గ్యాంగ్ కర్ణాటకతో పాటు తెలంగాణలో పలు ప్రాంతాల్లో ఇదే తరహా నేరాలకు పాల్పడినట్లు తేలింది. బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, సంతలు వంటి జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తూ వచ్చినట్లు గుర్తించారు. అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరిచారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలు జాగ్రత్తగా ఉండాలిజనసంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# భర్త వేధింపులతో భార్య బలవన్మరణం

**యాలాల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** యాలాల చెన్నారంలో ఘటన యాలాల:పుట్టింటి నుంచి డబ్బులు తీసుకురావాలని భార్యను వేదింపులకు గురిచేసిన భర్త చివరకు ఆమె ప్రాణాన్ని బలిగొన్నాడు. ఈ విషాద ఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిదిలోని చెన్నారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిటన వివరాల ప్రకారం.. తాండూరు మండలం వీర్‌శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్, శోభమ్మల కూతురు దేవి(33)ని చెన్నారం గ్రామానికి చెందిన జటంగి హన్మంతుకు ఇచ్చి 2010లో వివాహం చేశారు. కొన్నేళ్ల పాటు వీరి జీవితం అన్యోన్యంగా సాగింది. అయితే తాగుడుకు బానిసైనా భర్త హన్మంతు రోజు భార్యను మానసికంగా, శారీరకంగా చిత్రహింసలకు గురిచేశాడు. గతంలో చాలా సార్లు పెద్దల సమక్షంలో పంచాయితీపెట్టి సర్దిచెప్పినా అతడిలో మార్పు రాలేదు. చేసిన అప్పులు తీర్చడానికి పుట్టింకి వెళ్లి డబ్బులు తీసుకురావాలని వేధించేవాడు. ఈ క్రమంలో ఈ నెల 13న ఉపాధిహామీపనికి వెళ్లి ఇంటికి వచ్చిన భార్యను భర్త మరో సారి డబ్బుల కోసం వేధించాడు. 'మీ పుట్టింటికి వెళ్లి డబ్బులు తీసుకువస్తావా.. చస్తావా..?' అంటూ వేధించడంతో తట్టుకోలే ఇంట్లో ఉన్న గడ్డిమందు పారాక్వాట్ తాగింది. వెంటనే తన తండ్రి ఎర్ర శ్రీనివాస్‌కు ఫోన్ చేయగా ఉటాఉటినా గ్రామానికి చేరుకొని ఆటోలో తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించాడు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రలో చేర్పించి చికిత్స అందించారు. అప్పటికే ఆరోగ్యం క్షీణించడంతో చికిత్స పొందుతూ మంగళవారం ఆస్పత్రిలో మృతిచెందింది. మృతురాలి తండ్రి ఎర్ర శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు అల్లుడు జటంగి హన్మంతుపై హత్యాకేసు నమోదు చేసినట్లు తెలిపారు. కొడుకు పుట్టిన రోజునే తల్లి మృతి



జటంగి దేవి, హన్మంతు దంపతులకు అభిలాష్(13), పున్నమి(10) ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే మంగళవారం పుట్టిన రోజు కావడంతో కొడుకు అభిలాష్ తన తల్లి ఆశీర్వాదం తీసుకున్నాడు. సాయంత్రానికే తల్లి మృతి చెందడంతో ఆ బాలుడు గుండెలు అవిసేలా ఏడ్చాడు. బుధవారం చెన్నారంలో అంత్యక్రియలు జరుగగా 13 ఏళ్ల కొడుకు తన తల్లికి దహన సంస్కారాలు ముందుండి నిర్వహించాడు. ఇది చూసిన బంధువులు, గ్రామస్తులు కంటతడిపెట్టుకున్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా చేయాలి:

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**కోడంగల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్:** కొడంగల్ నియోజకవర్గం హకీంపేట్ నందు చేపడుతున్న వివిధ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం దుద్యాల మండలం హకీంపేట్ లో చేపడుతున్నఎడ్యుకేషన్ హబ్ లో ప్రతి ఒక సైట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, కళాశాల లు, ఫిజియోతెరఫీ, వెటర్నరీ కళాశాల, యుంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం గా జరగాలని, నిర్మాణ పనులన్ని యు నాణ్య తో ఉండాలని, ప్రతి వారం నిర్ధారించిన లక్ష్యం మేరకు పనుల పురోగతి ఉండాలన్నారు. ప్రతి సైట్ కు సంబందించిన ప్లాన్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం దుద్యాల మండలం ఎక్క చెరువు నందు సుమారు 20 లక్షల వ్యయం తో అంగన్వాడీ భవనాన్ని ప్రాంభించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంకటా చారి, గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, ఐసీడి ఎస్ సూపర్ వైజర్ నిర్మల, సంబంధిత అధికారులు ఉన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించాలి

**- పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్**




**షాబాద్, ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి)**షాబాద్ మండల పరిధిలోని నాన్ దార్ ఖాన్ పెట్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ పొన్న చైతన్య కృష్ణ రెడ్డి, ఉప సర్పంచ్ దయాకర్ చారి సందర్శించారు. ఈ సందర్భంగా వారు అంగన్వాడీ చిన్నార్లతో కలిసి నేలపై కూర్చుని ఎంతో ఆప్యాయంగా మధ్యాహ్న భోజనం చేశారు. కేంద్రంలో పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం నాణ్యతను వారు స్వయంగా పరిశీలించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూను తూచా తప్పకుండా పాటించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. స్థానిక నేతలు ఇలా పిల్లలతో కలిసి సాధారణంగా భోజనం చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# కూకట్‌పల్లి లో డ్రగ్స్ తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి ఫోరం మాల్ సమీపంలోని తొమ్మిదవ ఫేస్ రోడ్డు వద్ద ఎక్సైజ్ పోలీసులు జరిపిన తనిఖీల్లో డ్రగ్స్ తరలిస్తున్న వ్యక్తి పట్టుబడ్డాడు. అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనం పై వెళ్తున్న కోటేశ్వరరావును ఆపి తనిఖీ చేయగా అతని వద్ద ఆరు గ్రాముల హెరాయిన్ లభ్యమైనది. పోలీసులు నిందితుడి ను ంచి ఏపీ 07 బి సి 5767 నెంబర్ గల బైకు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచారు.

# కుటుంబ కలహాలతో ఇంటి నుండి బయటికి వెళ్లిన తల్లి కూతురు కనిపించడం లేదు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో భర్త తో గొడవ పడి భార్య కూతురు కనిపించకుండా పోయిన ఘటన వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఫిర్యాది జూపల్లి రాజు తెలిపిన వివరాల ప్రకారం తన భార్య అయిన జూపల్లి రాజ్యాలక్ష్మి వయస్సు 33 సం. లు వృత్తి : హౌస్ వైఫ్ , కూతురు చిర్వి వయస్సు 12 సం లు ఎన్‌జిఓ కాలనీ లో నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి భార్య భర్తల మధ్య వాగ్వాదం జరగటంతో రాత్రి 12 గంటల సమయంలో తన కూతురు ని తీసుకొని ఇంటి నుండి వెళ్ళినది. తరువాత వారి ఆచూకీ తెలియకపోవటం తో భర్త రాజు వనస్థలిపురం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని

## అమర్‌నాథ్ యాత్రికులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి

### -జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి):** అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తులు తప్పనిసరిగా ఆరోగ్య ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. యాత్రికులు తమ ఆరోగ్య స్థితి, వయస్సు, శారీరక సామర్థ్యాన్ని జీజీహెచ్ కొడంగల్ వైద్యుల ద్వారా పరీక్షించించుకొని సర్టిఫికెట్ పొందాలి.

అభ్యర్థుల ు ఆధార్ కార్డు, గుర్తింపు పత్రం, తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోల తోపాటు అవసరమైన వైద్య పత్రాలు తీసుకురావాలి. ఫిట్నెస్ సర్టిఫికెట్లు తాండూరు జిల్లా ఆసుపత్రిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జారీ చేస్తారు. ఇతర వివరాలకు 9491738499 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## గ్రామీణ యువతకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

### - జిల్లా యువజన క్రీడల అధికారి ఎంఏ సత్తార్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో బాలబాలికల కోసం గ్రామీణ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్తార్ తెలిపారు. ఈ శిబిరాలు ఏప్రిల్ 24 నుంచి జూన్ 7 వరకు కొనసాగనున్నాయి. ఆసక్తి గల యువతీ యువకులు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఇక శిక్షణ ఇవ్వదలచిన సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, నేషనల్, సీనియర్ క్రీడాకారులు తమ వివరాలతో కూడిన దరఖాస్తులను ఏప్రిల్ 24లోపు వికారాబాద్‌లోని జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుంది. శిక్షణ నిర్వహించే వారికి గౌరవ వేతనం తో పాటు క్రీడా సామాగ్రి అందజేయబడుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి ఎం.ఎ. సత్తార్ తెలిపారు.

## చంద్రవంచ సబ్ స్టేషన్ వద్ద మరమ్మత్తు పనులు

### -ఉదయం 8 నుంచి విద్యుత్ సరఫరాకు అంతరాయం

### -విద్యుత్ శాఖ డీఈ భాను ప్రసాద్



**తాండూరు ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం చంద్రవ ంచ గ్రామ శివారులో నూతన ంగా ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేసేందుకు మరమ్మత్తు పనులు జరుగుతాయని తాండూరు సబ్ డివిజన్ విద్యుత్ శాఖ డీఈ భాను ప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సబ్టేషన్ నుంచి వీడియో ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో 33 కే.వి. కరణ్ కోట్ ఫీడర్ నుంచి రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేస్తున్నామని చెప్పారు. దీంతో నేటి ఉదయం 08 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని చెప్పారు.

**ఇట్టి ఫీడర్ పరిధిలోని 33/11 కే.వి.కరణ్ కోట్ సబ్ స్టేషన్ 11 కే.వి. రాంపూర్ ఫీడర్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.**

## దేవనూర్ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**యాలాల :(ఏప్రిల్ 22) ప్రజా జ్యోతి** దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకా దేవి అత్తమ్మ మరణించిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వి.రాములు, నాయకులు మాజీ సర్పంచ్‌లు రవి గౌడ్,పటేల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శరణు,దౌలాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, శంకర్ నాయక్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ మంత్రి వెంకటయ్య, ఉప సర్పంచ్ బోడ్కమల్లేశం, మాధవి,మెట్లి కృష్ణ, విక్రాంత్‌తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**కొడంగల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :** లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణము లో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చే లే అవుట్ ను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు తొలగించారు, ఇంకా తొలగించాల్సిన ఇండ్లు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ కడ కార్యాలయం లో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్, తి డబ్ల్యూ ఐ డి సి, విద్యుత్ శాఖ ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. కొడంగల్ అభివృద్ధి పనులలో పురోగతి ఉండాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంకటా చారి, గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఎన్.ఎం ప్రశాంత్ గుప్తా, మండల తహసిల్దార్ రాంబాబు , కమిషనర్ బలరాం నాయక్ తదితరులు వెంట ఉన్నారు



# కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు స్టే

### - తీర్పును స్వాగతించిన జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి ):** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అమలును తెలంగాణ హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ తీర్పును బీఆర్ఎస్ నేత డాక్టర్ మెతుకు ఆనంద్ స్వాగతించారు. రేవంత్ రెడ్డి రాజకీయ కక్షసాధింపులో భాగంగా కమిషన్‌ను ఉపయోగించి కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీయాలని ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. హైకోర్టు తీర్పుతో ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం తెలంగాణకు కీలకమైన ప్రాజెక్టు అని, దెబ్బతిన్న భాగాలను వెంటనే మరమ్మతు చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో వచ్చే ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశముందని సూచించారు. రాజకీయాలను పక్కనపెట్టి ప్రజా ప్రయోజనాలపై దృష్టి సారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# వేసవి సెలవులు ఊరికి వెళ్తున్నారా? జాగ్రత్తలు తప్పనిసరి!

### - జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి) :** వేసవి సెలవుల సందర్భంగా ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి స్వగ్రామాలకు, విహారయాత్రలకు వెళ్తున్న నేపథ్యంలో చోరీలు జరిగే అవకాశముందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, హెచ్చరించారు. విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని సూచించారు. పొరుగువారికి సమాచారం ఇవ్వడం, రాత్రిళ్లు లైట్లు వెలిగేలా జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. అలాగే వేసవిలో పిల్లలు చెరువులు, కాలువల వద్ద ఈతకు వెళ్లే ప్రమాదం ఉందని, వారిని ఒంటరిగా పంపకూడదని, పెద్దల పర్యవేక్షణలోనే ఉండేలా చూడాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు జాగ్రత్తలు పాటిస్తే చోరీలు, ప్రమాదాలు నివారించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

# పరిగిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

## -- పాల్గొన్న నాయకులు

**పరిగి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** పరిగి పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని తొమ్మిదవ వార్డు (రుక్కుంపల్లి)లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్, కౌన్సిలర్ చంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశరాం రెడ్డి, కౌన్సిలర్లు, అక్బర్ హుస్సేన్, ఆరిఫ్ పటేల్ తదితరులు స్థానిక నాయకులు, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.



# పూర్వప్రిన్సిపల్ జ్ఞాపకార్థం గ్లాస్ అల్మరాల వితరణ:





**కోడంగల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల తప్రభుత్వ డీగ్రీ కళాశాల కు నారాయణ పేటకు చెందిన శ్రీమతి వగ్గు ఉమాదేవి ఆమె భర్త, కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ కీ. శే. డా. వగ్గు మనోహర్ గౌడ్ గారి జ్ఞాపకార్థం 2 లక్షల విలువ గల 15 గ్లాస్ అల్మరాలను ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కీ. శే. డా. మనోహర్ గౌడ్ గారు 2010 నుండి 2015 వరకు కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసారని, అతను అహర్నిశలు పనిచేసి కళాశాల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారన్నారు. బహూకరించిన అల్మరాలు, లైబ్రరీ మరియు ప్రయోగశాలల అవసరాలకు ఎంతో ఉపయోగకరమన్నారు. దాతల ధాత్రుత్వాన్ని, సేవాతత్పరతను కొనియాడారు. ప్రిన్సిపాల్ దాతలు శ్రీమతి వగ్గు ఉమా దేవి, ఎన్. ఆర్. ఐ. వగ్గు కిరీటి లకు ధన్యవాదాలు తెలిపారు. వగ్గు ఉమా దేవి మాట్లాడుతూ మనోహర్ గౌడ్ గారు ప్రాంతీయ అభిమానంతో కళాశాల అభివృద్ధికై విశేషంగా కృషి చేసేవారని, కళాశాల ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణమన్నారు. 2025-26 విద్యాసవత్సరం నుండి పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులో "డా. మనోహర్ గౌడ్ మెమోరియల్ అవార్డును" 5వేల నగదు మరియు బంగారు పథకంతో ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. కళాశాలకు ఈ విధంగా సహాయం చేసే గొప్ప అవకాశం రావడం తమ అదృష్టమన్నారు. అనంతరం శ్రీమతి ఉమాదేవిని ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో వగ్గు భాస్కర్ గౌడ్, పి. సతీష్ గౌడ్, వగ్గు నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, సి. ఎస్. ఆర్ కోఆర్డినేటర్ టి. రాంబాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నవీన ఆదర్శ పాఠశాల 39 వ వార్షికోత్సవ వేడుక:

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఎన్ఎం ప్రశాంత్ గుప్తా**





**కొడంగల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల నవీన ఆదర్శ పాఠశాలలో పాఠశాల వ్యవస్థాపకులు డి. వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజ్ ఆధ్వర్యంలో పాఠశాల 39 వ వార్షికోత్సవం, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్త , వైస్ చైర్మన్ శంకర్ నాయక్, కౌన్సిలర్ లు కృష్ణం రాజు, సయ్యద్ హమీద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయీమ్ హాజరై విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమగ్ర అభివృద్ధికి పాఠశాల కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ ఎం లు రాములు, హకీమ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృతం




వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి): జిల్లాలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళనను మరింత ఉధృతం చేశారు. వికారాబాద్ పట్టణంలో జరిగిన ఆర్టీసీ జేఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఈ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా, 2021 తో పాటు 2025 పే స్కేల్స్‌ను అమలు చేయాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. యాజమాన్యం ఇప్పటికీ స్పందించకపోవడంతో ఆర్టీసీ కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. వికారాబాద్ డిపోలో సుమారు 250 మంది కార్మికులు పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు దశలవారీగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. అవసరమైతే మరింత తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు గోపాల్, సుదర్శన్, జీవీకే రెడ్డి, జ్యోతి,లత గౌరీ, లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లకు పూర్తి రక్షణ

**- విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు**

**- జిల్లా ఎస్పీ హెచ్చరిక**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** విధులకు హాజరయ్యే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు పూర్తి రక్షణ కల్పిస్తామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. బస్సుల రాకపోకలకు ఆటంకం కలిగించడం, రాళ్లు రువ్వడం, ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా రవాణా వ్యవస్థపై దాడులు చేస్తే సాధారణ ప్రజలకే నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడులు చేయడం తీవ్రమైన నేరమని, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి హింసకు ప్రేరేపించే వారిపై కూడా నిఘా ఉంచినట్లు చెప్పారు. సీసీటీవీ పర్యవేక్షణ ద్వారా అల్లర్లలో పాల్గొన్న వారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని వెల్లడించారు. యువత భావోద్వేగాలకు లోనై చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకూడదని, శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచా

# వికారాబాద్ జిల్లాలో వెల్ఫేర్ వీక్ కార్యక్రమాలు విజయవంతం



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ 3వ రోజు కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గిరిజన, సామాజిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల శాఖల అధికారులు కమలాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాధవరెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ డి నిత్యానందం వెల్ఫేర్ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థుల వసతి సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన మరమ్మత్తులు, మౌలిక వసతులపై అంచనాలు సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నారు. అనుమతులు లభించిన వెంటనే మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు చేపడతామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి తెలిపారు.

# లాల్ సింగ్ తండాలో ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సదుపాయం కల్పించిన సర్పంచ్

**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించిన గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పనిచేసేటప్పుడు వాళ్లకి ఓఆర్ఎస్ మరియు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని పని చేసుకునేవాళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో చెట్టు కింద బస చేసి వారితో సంభాషించిన గ్రామ సర్పంచ్ ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శారద, ఆశా వర్కర్ అంజమ్మ, వార్డు సభ్యురాలు శివమ్మ, శాంతి, రాజు, కిషన్, రాంచందర్ తదితరులు తాండ వాసులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

**- పాల్గొన్న ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వార్షిక మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమం భాగంగా కొత్రేపల్లి గ్రామ శివారులో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పాల్గొని ఆయుధాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా వివిధ తుపాకులతో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించి, పోలీసు సిబ్బందికి ఖచ్చితత్వం, వేగం, సమన్వయం ప్రాముఖ్యతను వివరించారు. ఫైరింగ్ సమయంలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇలాంటి శిక్షణలు అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ వీరేష్, ఆర్ఐ నాగరాజు, శ్రీశైలం తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.